# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 29 అక్టోబరు, 2025 | పేజీలు :08


## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం



వివరాలు మెయిన్‌లో...

## ధాన్యం కొనుగోలు సెంటర్‌కు స్థలాన్ని కేటాయించాలని ధర్నా

ప్రజాపక్షం/చిగురుమామిడి:రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు స్థలం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వస్థలాన్ని ఐకెపి సెంటర్‌కు కేటాయించాలని బొమ్మనపల్లి గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. తహసీల్దార్ వచ్చి తమకు ప్రభుత్వభూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించేది లేదని బైఠాయించారు. చిగురుమామిడి ఎస్ఐ సాయికృష్ణ తమ సిబ్బందితో అక్కడికి రాగానే తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఇరిగేషన్ ఏఈ నెహ్రూ అక్కడికి చేరుకుని ప్రజలతో మాట్లాడారు. 40 వేల క్వింటాళ్ల వరి పంటను పండించే గ్రామంలో తమ పంటను విక్రయించుకునేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని కత్తుల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వస్థలాన్ని ఐకెపికి కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌ను పలుమార్లు కలిసి తమ సమస్యను విన్నవించామని తెలిపారు. సర్వే నెంబర్ 685లో ఐకెపి సెంటర్‌కు స్థలం కేటాయించే వరకు ఎలాంటి కొనుగోలు జగనీయబోమని ట్రాక్టర్ సంఘం, రైతు సంఘం, హమాలీ సంఘం నాయకులు కత్తుల రమేష్, చట్ల మొగిలి, మామిడి రాజు, పెద్ద బత్తుల రాజయ్య, మామిడి వెంకటయ్యలు స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, నాయకులు కంది శంకర్, పెండ్యాల సదానందం, తోట శ్రీనివాస్, కత్తుల ప్రశాంత్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ పెండ్యాల శారద, మహిళా సంఘం నాయకులు జంగం సరవ్వ, మిట్టపల్లి రాజేశ్వరి తదితరులున్నారు.



## వైద్య,నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం



కలెక్టర్ అభిలాష అభినవ్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో,ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు,రహదారు లు,ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.కళాశాల ప్రధాన భవనం,రోడ్డు నిర్మాణం,బాలక,బాలికల వసతి గృహాలు,ప్రిన్సిపల్,సూపరింటెండెంట్ వసతి గృహాలు,అతిథి గృహం,ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి,అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/దండేపల్లి :దండేపల్లి మండలం కేంద్రంలో ఐకెపి స్పందన గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం లక్షట్ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. తాలు తప్ప లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, స్థానిక ఎం పి టి సి ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్కూరి రాజన్న, బండ రాకేష్, బోయిడి వెంగళరావు, సి సి తిరుపతి గౌడ్, విఓఎ బుర్ర వాణి, గ్రామైక్య సంఘం సభ్యులు మన్నె పద్మ, బుర్ర అపర్ణ, విజయ, అజ్మీర్ వసంత, రైతులు బొలిశెట్టి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సి.ఆర్.పి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి ఆర్ పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సి.ఇ. ఓ. ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో సీనియర్ 8 మంది సి. ఆర్. పి ల చే 13 మండలాల్లో 15 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణ లు/అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం, ఆదర్శవంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లోడిఆర్డిఓ కాళిందని,అదనపు డిఆర్డిఓ బి రవీందర్ ,డి. పి. యం. కే. రవి, జిల్లా సమాఖ్య ఓబీలు, తదితరులు హాజరైనారు.

## భార్యను కొట్టిన కేసులో భర్త అరెస్ట్

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సత్తినేని కరుణాకర్ అనే వ్యక్తి మద్యానికి బానిసై త్రాగివచ్చి భార్య, పిల్లలను కొడుతూ చిత్ర హింసలకు గురిచేశారు. కుటుంబ సభ్యులు కరుణాకర్‌కు పలుమార్లు నచ్చజెప్పినా వినకుండా తాగి వచ్చి సాయంత్రం సమయంలో భార్య, కూతురు, కుమారుడులను ఇష్టారీతిన కొట్టారు. భార్యను కట్టెతో చేతులపై ఇతర బాగాలపై కొట్టి గాయపరచగా స్థానికులు భార్యను 108లో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పి చికిత్స అందించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిఐ నిరంజన్‌రెడ్డి గత రెండు రోజులుగా పరారీలో ఉన్న కరుణాకర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## జిల్లాస్థాయి ఫుట్‌బాల్ పోటీలో మానేరు విద్యార్థి ప్రతిభ

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన అండర్ 14 ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లాలోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు విద్యాసంస్థల పిఇటి సిలివేరి మహేందర్ తెలిపారు. పాఠశాలకు చెందిన మహ్మద్ సాకీబ్ అద్వితీయ ప్రతిభ కనబరిచి కరీంనగర్ జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సాకీబ్‌ను విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంత రెడ్డి అభినందించారు.విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపల్ సరితారెడ్డి, పిఇటిలు సిలివేరి మహేందర్, జహేద, తిరుపతి, స్వామిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జానకి మాట్లాడుతూ తల్లులకు,గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్లతో కూడిన ఆహార పద్ధతులు గర్భస్థ శిశువు ఎదుగుదలకు తీసుకోవలసిన ఆహార పదార్థాలపై వివరించారు. చిరు ధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. చిన్న పిల్లల్లో రక్తహీనత లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లి దండ్రుల పైన ఉన్నదని అందుకు ఆహారము ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ,అంగన్వాడి టీచర్ సైండ్ల రజిత గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రుణం తీర్చుకోలేనిది

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**తమ నలభై ఏళ్ల కలను సాకారం చేస్తున్నందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు మానేరు బ్రిడ్జి సాధన సమితి బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని మహాశక్తి ఆలయంలో మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు పుల్లెల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్‌వర్మ, పుప్పాల రఘు, బ్రిడ్జి సాధన సమితి ప్రధాన కార్యదర్శి పుల్లెల రాముతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. గన్నేరువరం మండలంలోని మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.77 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినందున గన్నేరువరం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్లెల జగన్‌మోహన్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పరిష్కారం కాని గన్నేరువరం మండల ప్రజల చిరకాల కోరిక మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం, గన్నేరువరం మండల అభివృద్ధి కోసం, ఇచ్చిన మాట కోసం, పట్టువదలని విక్రమార్కుడిలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పించి బ్రిడ్జి నిర్మాణ అనుమతులు ఇప్పించి అతి తక్కువ కాలంలోనే నిధుల విడుదలకు సహకరించిన బండి సంజయ్‌కు మండల ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం చొక్కారావుపల్లి ఖాజీపూర్ మధ్య కాకుండా గన్నేరువరం ఎలగందుల మధ్య చేపడితే మండల ప్రజలకు సౌకర్యంగా ఉండడమే కాకుండా కరీంనగర్ జిల్లా కేంద్రానికి దూరం తగ్గుతుందని, బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం వెంటనే శంకుస్థాపన చేయాలని కోరారు.



# జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు

### ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జగిత్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు మంజూర్ చేయడం ఆనందదాయకమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నా రు. మంగళవారం ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యేసంజయ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల ము న్సిపాలిటీకి అత్యధికంగా రూ.62.50 కోట్ల నిధులు మంజూర్ చేయడం జరిగిందని, జూన్ చివరివారంలో రూ .32 కోట్లు నిధులు మంజూర్ కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అమృత్‌స్కీమ్ లో మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టామని, నూకపల్లిని అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాలలో విలీనం చేసినట్లు తెలిపారు. గతంలో నేడు నిరంతరం జగిత్యాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. జగిత్యాల పట్టణం జిల్లాకు గుండెకాయ వంటిదని, ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంగా మూడు జాతీయ రహదారులు మంజూర్ అయ్యాయని పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, రోళ్లవాగు చివరి దశలో ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎవరూ ఆక్రమించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మ ణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతిలక్ష్మ ణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులుపిట్ట ధర్మరాజు, జంబర్తి రాజ్‌కుమార్, శ్రీనివాస్ , అహమ్మద్, పెద్దింటి రాజు, ఆరుముల్ల పవన్, ప్రభాత్‌సింగ్ ఠాగూర్, పోతునక మహేష్, రంగు మహేష్, యంఏ ఆరిఫ్, ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి రాకుండా పశువులకు టీకాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రైతులు విధిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయి ంచాలని తద్వారా పశువులకు వ్యాధి సోకకుండా ఉంటుందని ప్రైమరీ వెటర్నరీ సెంటర్ వెనుగుమట్ల డాక్టర్ తిరుపతి గౌడ్ అన్నారు.మంగళవారం గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో ,పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైనదని పశువులకు ఒకదాని నుండి ఒకదానికి సంక్రమిస్తుందని అన్నారు. గాలికుంటు వ్యాధి సోకకముందే టీకాలు వేయించి నివారణ చేపట్టాలని ఈ వ్యాధి సోకిన పశువులు నోటిలోనూ ,కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి పశువులు సరిగ్గా నడవలేవని ,మేత కూడా సరిగా తినలేవు దీనివలన పాల దిగుబడి నాణ్యత తగ్గిపోతాయన్నారు .గాలికుంటు వ్యాధి సోకక ముందే టీకాలు వేయి ంచి నివారణ చేపట్టాలని గాలి కుం టు వ్యాధి సోకిన పశువులను ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాల ని లేనట్లయితే అన్ని పశువులకు వ్యాధి సోకి తీవ్ర నష్టం కలిగిస్తుంద ని అన్నారు. ప్రభుత్వం పశు వైద్య శాఖ ద్వారా ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకొని గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి తమ పశువులను వ్యాధి బారిన పడకుండా రక్షించుకోవాలని సూచించారు.గ్రా మంలో 670 పశువుల (ఆవులు గేదెలు ) కు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.వెనుగుమట్ల ప్రైమరీ వెటర్నరీ డాక్టర్ కే. తిరుపతి గౌడ్ , సిబ్బంది ప్రశాంత్ ఎల్ ఎస్ ఏ ,మనోజ్ ,అజీజ్ గోపాల మిత్రులు శ్రీకాంత్ ,నరహరి రైతులు పాల్గొన్నారు.

## వరి కోతలపై అవగాహన

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ వరప్రసాద్ మండల వ్యవసాయ అధికారి ఆకు రాజుకుమార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్ యజమానులకు వరి కోతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కోతలపై అవగాహన కలిపిస్తూ వారు మాట్లాడారు.వరి పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని, హార్వెస్టర్ యొక్క ఆర్ పి ఎం 1819 మధ్యలో ఉంచి వరి కోతలు చేపట్టాలన్నారు. వరి కోత సమయంలో జాగ్రత్తలు పాటించినట్లయితే నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చని తహసిల్దార్ వరప్రసాద్ వ్యవసాయ అధికారి ఆకురాజు కుమార్ లు హార్వెస్టర్ యజమానులకు సలహాలు సూచనలను అందించారు. ఈ సమావేశంలో హార్వెస్టర్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల వద్ద ఆందోళన

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలంలోని ఓ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వివిధ పార్టీలు, వివిధ సంఘాలతో పాటు తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల గేటు ముందు ధర్నా నిర్వహించారు. అటెండర్ యాకూబ్ పాషా తీరును ఖండిస్తూ అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలికల భద్రతకు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాస్థలంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అధిక బందోబస్తు ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకోవడంతో వారు గేటు ముందు కూర్చుని నిరసన తెలిపారు. కలెక్టర్ వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధ్యులపై నిష్పాక్షిక విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు, గంగాధర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేపట్టారు.

## అంతర్జాతీయ కూచిపూడి నృత్యపోటీలలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ నృత్య పోటీలలో యస్.అక్షయసాయి. యం.స్నేహారెడ్డి (10వ), యస్.అద్వైత, యం.ప్రణవ సాయి, హంసికా యాదవ్, సిహెచ్ హనీ (8వ), వి.సాకేత్,అశ్విక్ యాదవ్ (7వ) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, కాశీ విశ్వనాథ ఆలయం, అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్, నోబుల్ వరల్డ్ రికార్డ్, ఛంఫ్లాస్ వరల్డ్ రికార్డుల నుంచి ప్రశంసాపత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కో ఆర్డినేటర్లు రామ, నాగరాజు, నాట్యాచార్యులు వి.రంగాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని కరీంనగర్, దుర్శేడ్ పాక్స్ ఆధ్వర్యంలో చర్లభూత్కూర్, జూబ్లీనగర్, నగునూర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, తోట తిరుపతిలు ప్రారంభించారు. చామనపల్లిలో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిడివో సంజీవరావు ప్రారంభించారు. మండల పంచాయతీ అధికారి రాము, ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రావు, ఐకెపి బిసి రాజేశం, ప్యాక్స్ ఉపాధ్యక్షుడు బీరం ఆంజనేయులు, డైరెక్టర్లు గంట శంకరయ్య, సాయిల మహేందర్, చేవేళ్ల గంగయ్య, సిఇఒరమేష్, రమణారెడ్డి, కూర శ్యాంసుందర్‌రెడ్డి, కూర నరేష్‌రెడ్డి, నరహరి ప్రవీణ్‌రెడ్డి, రుద్ర రాము, మునిరెడ్డి, వెల్పుల వెంకన్న, అయిలయ్య, శంకరయ్య, గంగయ్య, గంగయ్య గౌడ్, కనుకయ్యలున్నారు.



## నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

**ప్రజాపక్షం/కరీంనగర్:**గంగాధర మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అటెండర్ యాకూబ్‌పాషాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. సంవత్సర కాలం నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల చిత్రాలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ యాకూబ్ పాషాపై దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పునరావృతం కాకుండా చూడాలని, ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత వహించాలని, కలెక్టర్ తక్షణమే ఆ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# కోటిలింగాలను మార్చే ప్రయత్నం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వేములవాడ రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కోటిలింగాలను మార్చే ప్రయత్నం చేస్తున్నారనీ దీనికన్నా ముందు దర్గాను తొలగించిన తరువాతనే కోటిలింగాలను అక్కడి నుండి జరపాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. ఆలయంలో ఇతర మతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నాయని వాటిని జరపకుండా కోటిలింగాలను జరపాలనే ప్రయత్నం చేస్తున్నారనీ దీనివలన హిందువుల మనోభావాలు దెబ్బతింటాయనీ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విటిడిఏ వైస్ చైర్మన్ గరీమ అగర్వాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి,గొప్పడి సురేందర్రావు, రాజు రావు, దుమాల శ్రీకాంత్, వేణుగోపాలరావు, కోడె రమేష్, మీరాల్కర్ బాలాజీ, రాపెల్లి శ్రీధర్, బురుగుపల్లి పరమేష్, సౌల క్రాంతి, గజ బింకర్ చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓని సన్మానించిన నాయకులు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నూతన ఎంపిడిఓగా సిహెచ్. గణేష్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, దేశెట్టి జీవన్, గుజ్జుల రమేష్ లు ఎంపిడిఓని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలన్నారు. ప్రజాసేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్‌లైన్ నెంబర్ 14432, లోగోకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి ఎం.శ్రీనివాసరావు, ఆర్డీవో మహేశ్వర్, జడ్పి సీఈవో శ్రీనివాస్ తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు స్థలం కోసం తండాల మధ్య ఘర్షణ



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని మద్దిమల్ల గ్రామంలో గత కొద్ది రోజులుగా లొద్ది తండా, మద్దిమల్ల తండాల మధ్య ధాన్యం కొనుగోలు స్థలం కోసం పరస్పర ఘర్షణలు జరుగుతున్నాయి. ఇట్టి విషయంలో స్థానిక పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వారు వినకపోవడంతో, మంగళవారం సిరిసిల్ల జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్, తహశీల్దార్ ముక్తార్ ఫాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మ ణ్‌లు కలిసి రెండు తండాల పెద్దమనుషులతో మాట్లాడారు. ఊరికి దగ్గరలో ఉన్న ఫారెస్ట్ భూమి అందరికీ అందుబాటులో ఉందని, అందులో తాత్కలికంగా ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. ఫారెస్ట్‌కు సంబంధించిన భూమిలో ఎవరివైన ధాన్యం కుప్పలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని, లేని పక్షంలో జెసిపి సహాయంతో గుంతలు తీసి వరి ధాన్యం పోయకుండా చేస్తామని హెచ్చరించారు. అధికారులు చెప్పిన విషయాలు ఇరు వర్గాల వారు వినడంతో సమస్య సద్దుమనిగింది. అనంతరం రెండు తండాల గిరిజన పెద్దమనుషులు, మహిళా స ంఘాల లీడర్ల తో కలిసి అధికారులు ధాన్యం కొనుగోలు సె ంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వేముల లక్ష్మ ణ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రంజిత్ కుమార్, సక్కరాం, పద్మలత, ఆర్ఐ శివకుమార్, ఏపీఎం సుదర్శన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వైద్యులు రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆప్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు.

**శిబిరానికి ఎందరు వచ్చారు?**

దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు. మొత్తం 50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు. శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్,డీపీఎంరవీందర్‌పాల్గొన్నారు.

# బాధ్యులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేదించిన ఘటనలో ఉపాధ్యాయులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాదుతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాలలో ఉపాధ్యాయులందరిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులను వేధించిన అటెండర్ యాకూబ్ పాషాను విధుల నుంచి పూర్తిగా తొలగించాలని సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేసినట్లు , ప్రతి ఉపాధ్యాయున్ని పాఠశాల నుంచి బదిలీ చేస్తామని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో అలరించిన ఫ్రెషర్స్‌డే



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**కరీంనగర్ సీతారాంపూర్‌లోని శుభం గార్డెన్‌లో మంగళవారం ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఫ్రెషర్స్‌డే 'డ్రీమోరా 2025' పేరిట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని విధ్యార్థి దవలోనే నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కటోర శ్రమతో గమ్యం వైపు అభివృద్ధి చెందేలా ప్రణాళిక రచించుకోవాలన్నారు. గురువు లేని విద్య గుడ్డిదని, అంతర్జాలంలో అనంతమైన విజయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ తరగతి గదిలో అధ్యాపకుల నుంచి పొందిన విద్య ఎంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విధ్యార్థినులు పాల్గొన్నారు.

# నేటి నుండి సోయా పంట కొనుగోలు ప్రారంభం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో బుధవారం నుండి సోయా కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం తెలిపారు.రైతులు పండించిన సోయా పంటను తొందరగా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీ హరిరావు తీసుకువెళ్లారని తెలిపారు.వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.సోయాబీన్ పంటకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.5,328 చొప్పున మద్దతు ధరను ప్రకటించిందని అన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

ఇన్‌చార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తుల కొనుగోలు ఇతర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కావాల్సిన హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ, అగ్రిమెంట్లు రెండు రోజుల్లోగా అందజేయాలని సూచించారు. 2024 25 ఖరీఫ్, యాసంగి సీజన్ సంబంధించిన సీఎంఆర్ గడువులోగా అందించాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రై స్ మిల్లర్ల ఇబ్బందులను పౌరసరఫరాల శాఖ దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరించిన కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**జిన్నింగ్ మిల్లులో మిల్లుల్లో వసతులు కల్పించాలి**

జిల్లాలోని ఐదు సీసీఐ కొనుగోలు కేంద్రాలైన జిన్ను మిల్లుల వద్ద పత్తి రైతులకు కనీస వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, కపాస్ కిసాన్ అప్లికేషన్లో స్లాట్ బుకింగ్ తదితర అంశాలు తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తూనికలు కొలతలు శాఖ వారి ఆమోదించిన కాంటాలను వినియోగించాలని, అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు పొందాలని ఆదేశించారు. జిల్లాలోని 29 వేల మంది రైతులు కపాస్ కిసాన్ లో వివరాలు నమోదు చేసుకున్నారని సీసీఐ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు



రెండు ఏర్పాటు చేశామని ఆయా ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్ఫేడ్ అధికారి హబీబ్, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నవంబర్ 1న నిరసన కార్యక్రమం

ప్రజాపక్షం / రుద్రంగి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ఎఫ్ వీహెచ్ పి మండల శాఖల ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ,సుప్రీంకోర్టు చీఫ్ జ స్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లో నవంబర్ 1ననిర్వహించే నిరస న కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కో రారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మా దిగ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటి నాడు హైదరా బాద్ లో భారీ నిరసన కార్యక్రమం కలదని ఈ ర్యాలీలో మన మండల కేంద్రం నుండి కులా లకు అతీతంగా మేధావులందరూ తరలిరావా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల ఎంఆర్పిఎస్ కార్యదర్శి కట్కూరి దాసు, మల్యాల లింగయ్య, నేదురి సునీల్, అల్లూరి ల చ్చి రెడ్డి, దయ్యాల పెద్దులు, నెవురి నాగేష్, బోయిని చంద్రయ్య, తర్రె సుదర్శన్, గడ్డం మ హేందర్, ఆర్మూర్ నర్సయ్య, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావుకు జువ్వాడి పరామర్శ

ప్రజాపక్షం/కోరుట:మాజీ మంత్రి సిద్దిపేట ఎ మ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారా యణ రావు మంగళవారం మృతి చెందగా వారి పార్థివ దేహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మాజీ మంత్రి కేటీఆర్‌లతో కలిసి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యు లను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ జువ్వాడి నర్సింగరావు పరామర్శించారు.

## రక్తదాన శిబిరం...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని లక్ష్మీ క ల్యాణమండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పా టు చేశారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బొమ్మ కంటి సతీష్ కుమార్ గుప్తా, వంగ గిరిధర్ రెడ్డి (51వ సారి), కొండ్లెపు జగదీష్ కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్స్‌ను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడి సంపత్ ఎన్నిక

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలం హరిపురం గ్రామంలో మంగళ వారం నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన శాఖ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా కూ స సంపత్,ఉపాధ్యక్షుడు ఎగుర్ల రాజు,జనరల్ సెక్రెటరీ జంగపల్లి విజయ్,కార్యదర్శి అదూరి శ్రీకాంత్,అధికార ప్రతినిధి చేనవేన ప్రశాంత్ తోపాటుతదితరులను కార్యవర్గ సభ్యులుగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సంద ర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా జనరల్ సెక్రెటరీ చేనవేన సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు చేనవేన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అణువుల రాజేందర్, పార్టీ సీనియర్ నాయ కులు బోడ ప్రకాష్ రెడ్డి, యారా రాజయ్య, ఏగుర్ల కుమార్ తో పాటు పాల్గొన్నారు.

## లంచగొండి అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎసిబికి చిక్కిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో లంచాలు పెరుగుతున్నాయి..!

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి



ప్రజాపక్షం/ముత్తారం : లంచగొండి అధికారులపై చర్య లు తీసుకోవాలని, ఎసిబి అధికారులకు చిక్కిన అవినీతి అ ధికారులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలుతీసుకో కపోవడతో లంచగొండి అధికారులు విపరీతంగా పెరిగి పోయి అమాయకుల నుండి లంచాలు వసూలు చేస్తున్నా రని కిషన్ రెడ్డి అన్నారు.మంగళవారం కిషన్ రెడ్డి విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట లంచ గొండి అధికారులు ప్రజలను, రైతులను పీడిస్తూ లంచా లు తీసుకుంటూ ఎసిబిఅధికారులకు పట్టుబడుతూ.. కో ర్టుకు వెళ్తూ యదావిధిగా విధులు నిర్వహిస్తున్నారని వారిపై ప్రభు త్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్లే అవినీతి అధికారు లు దర్జాగా రైతుల నుండి లం చాలు వసూలు చేస్తూ ప్రభుత్వ నుండి వచ్చే జీతభత్యాలు పొందు తున్నారని అవినీతికి పాల్పడ్డ అధికా రులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొల గిస్తూ వారి కుటుంబీకులకు ప్రభుత్వపరంగా ఎలాంటి సంక్షేమ పథకాలు ఉద్యోగా అవకాశాలు లేకుండా చట్ట సవరణ చేయాలని కిషన్ రెడ్డి సూచించారు. రెవెన్యూ అధి కారులతో పాటు ఇతర శాఖల ప్రభుత్వాధికారులు ప్రజల రైతులను పీడిస్తూ లంచాలు తీసుకునే వారికి ఇదొక గుణపాఠం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## చురుగ్గా రోడ్డు పనులు

హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు,ప్రజలు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుండి అడవి శ్రీరాంపూర్ వరకు సుమారు 13 కి.మి మీటర్ల మేరకు చేపడుతున్న తారు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి.ఖమ్మంపల్లి నుండి అడవి శ్రీరాంపూర్ వరకు చాలా కాలం నుంచి రహదారి గోతులు మయం కావడంతో విద్యా ర్థులు,ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది.మండల ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణ పనులకు వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీంతో సంబంధిత పిడిఆర్ కాంట్రాక్టర్ రోడ్డు పనులను వేగవం తంగా చేపిస్తున్నారు. రెండు,మూడు రోజుల్లోనే ఈ తారు రోడ్డు పనులు కానుండడంతో మండల ప్రజలు,వాహన దారుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్లిష్టమైన వైద్య సేవలను అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి

ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్




ప్రజాపక్షం/పెద్దపల్లి:క్లిష్టమైన వైద్య సేవలను పెద్దపెల్లి జి ల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.వెంకటరావుప ల్లి గ్రామానికి చెందిన గర్భవతి లావణ్యను బిపి ఎక్కువగా ఉండడంతో పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేం ద్రంలో 06.10.2025 న అడ్మిట్ చేశారని,బిపి కంట్రోల్ కాకపోవడం వలన అత్యవసరంగా 07.10.2025 రోజు న ఆసుపత్రి సిబ్బంది సర్జరీ చేసి బాబు 1.3kg తో జన్మిం చడం జరిగిందని ,బాబుకు శ్వాసకు సంబంధించిన ఇ బ్బంది ఎక్కువగా ఉండడం వలన పెద్దపల్లి మాతా శిశు లోని ఎస్ఎన్‌సియులో సిపిఎపి అనే మెషిన్ ద్వారా రెండు రోజులు కృత్రిమ శ్వాస అందించడం జరిగిందనీ , సిపిఎ పి మీద నుండి తీసాక రెండు రోజులు నాసల్ ప్రాంగ్ ద్వారా శ్వాస అందించడం జరిగిందనీ,రెండు రోజుల తరవాత ఎటువంటి అవసరం లేకుండా బాబు తనంతట తాను శ్వాస తీసుకున్నాడని, తల్లికి కంగారు మదర్ కేర్ శిక్షణ ఇచ్చామనీ,ఈ పద్ధతి ద్వారా బాబు బరువు 1.512 కెజిపెరిగిన అనంతరం తల్లి పూర్తిగా ఆ బాబు ను జాగ్ర త్తగా చుసుకోగలదు అని నమ్మకం వచ్చాక పెద్దపల్లి మాతా శిశు లో నివఎస్ఎన్‌సియు నుండి బాబుని మంగళ వారం రోజున డిచ్చార్జ్ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎన్‌సియు డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ మ రియు సపోర్టింగ్ స్టాఫ్ అందరిని జిల్లా ఆసుపత్రి, పెద్దప ల్లి సూపరింటెండెంట్ డా . కె శ్రీధర్ అభినందించారు. పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో ఎస్ ఎన్ సి యు విభాగాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు 300 పైచిలుకు నవజాత శిశు వులకు చికిత్స అందించడం జరిగిందనీ, పెద్దపెల్లి జిల్లా ప్రజలు ఇలాంటి సేవలు పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నందున ఈ సేవలను వినియోగించు కోవాలని కోరారు.

## నవంబర్ 1న చలో హైదారాబాద్...

ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్



ప్రజాపక్షం/వీర్నపల్లి:నవంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే 'హలో దళిత అన్న' కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ పిలు పునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మంగళ అధ్యక్షులు గద్దరాశి భగవంతం ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు హాజరై ఆయన మాట్లాడారు. పద్మశ్రీ మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిజెఐ బిఆర్ గవై పై జరిగిన దాడిని నిర సిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే దళి తుల ఆత్మగౌరవ ర్యాలీని దళితులు, ప్రజాస్వామ్యవా దులు, మానవతావాదులు పార్టీ లకు, కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. దాడికి పాల్ప డిన లాయర్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని, దీని వెనక ఉన్న కుట్ర దారు లను కూడా పట్టుకొని శిక్షించాలని జిల్లా కమిటీ తరుపున డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ అత్యంత సవాళ్లతో కూడుకున్నదని, ఇది దళితుల ఆత్మగౌరవం కోసం జరు గుతుంది కాబట్టి ప్రతి మాదిగ బిడ్డ ప్రత్యేక శ్రద్ధతో పాల్గొ నాలని సూచించారు. కార్యక్రమంలో మల్లారం రాజయ్య, పొత్తూరి మోజెస్, మల్లారపు లక్ష్మణ్, మల్లారపు రవి, వర్లపల్లి దేవయ్య, పసుల గంగరాజు, పసుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయి



ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ వసతి గృహంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నాసా ముత్తు భా రత్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే దు ష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజానికి పాటుపడాలని సూచించారు. అనంతరం మండల పరిష త్ అభివృద్ధి అధికారిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ శ్రీ కాంత్‌ను శాలువాతో సన్మానించారు. సూపర్వైజర్ శంకరమ్మ, జిల్లా కోఆర్డినేటర్ మానస కెజిబివి విద్యార్థులు,తదితరు లు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎంపిడిఒలు



ప్రజాపక్షం/పెద్దపల్లి :గ్రూప్ 1 నియామకాల లో భాగంగా పెద్ద పల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఒలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధిం చిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధిం చిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది. కంకణాల శ్రీజ రెడ్డిను మంథని ఎంపిడిఒగా, వేముల సుమ లతను అంతర్గాం ఎంపి డిఒ గా, సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఒ గా కలెక్టర్ కేటా యించారు.ఈ కార్యక్రమంలోజెడ్‌పిసిఇఒ నరేందర్‌పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవలే మరణిం చగా వారి కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు దొడ్డ బాలాజీతో పాటు కాంగ్రెస్‌నాయకులు పరామర్శించి మృ తుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.మండల అధ్య క్షుడు బాలాజీ వెంట కాంగ్రెస్ నాయకులు తాండ్ర మల్లేష్,లక్కం ప్ర భాకర్, మండల రవీందర్,మూగ రవీందర్,తోడేటి శశి కుమార్ గౌ డ్,దామ మదన్,నాంపాని సదయ్య,ఆకోజ్ అశోక్ చారి,బందెల మ ల్లయ్య, చొప్పరి రాజాలు,చొప్పరి రోషాలు,మారుపాక మధుకర్,బొజ్జ మహే ష్, తుమ్మల శ్రీనివాస్,దొంగల కుమార్‌తోపాటు యూత్ నాయకులు సాదా స్వామి పాల్గొన్నారు.

## సైకిల్ ర్యాలీలో ఓడేడు యువకులు



ప్రజాపక్షం/ముత్తారం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల సందర్భంగా ముత్తారంఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో మంగ ళవారం నిర్వహించిన సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో ఓడేడు గ్రామా నికి చెందిన సిరికొండ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో 8 మంది యు వకులు సైకిల్ ర్యాలీ లో పాల్గొన్నారు. కాగా ఈ సైకిల్ ర్యాలీలో పా ల్గొన్న యువకులను గోదావరిఖని ఎసిపి మడత రమేష్,మంథని సిఐ రాజు గౌడ్, ముత్తారం ఎస్ఐ రవికుమార్ అభినందించారు.

# వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లాలో వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య వ్యర్థాల నిర్వహణపై (బయో మెడికల్ వేస్టేజీ మేనేజ్మెంట్) అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులు,నర్సింగ్ హోమ్ లు,వ్యాధి నిర్ధారణ కేంద్రాలు,పశు ఆసుపత్రులు,వైద్య శిబిరాల్లో నుంచి నిరంతరం వైద్య వ్యర్థాల సేకరించి,ప్రభుత్వం నిర్ధారించిన శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి,నిర్వీర్యం చేయాలని అన్నారు.ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా వైద్య వ్యర్థాలు సేకరించాలన్నారు.వైద్య వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బయట పారివేయరాదని అన్నారు.ఇలా చేస్తే పర్యావరణానికి ఎంతో ప్రమాదం కలుగుతుందని చెప్పారు.ఇందుకు గాను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా కాలుష్య నియంత్రణ అనుమతులు కలిగిఉండాలని వివరించారు.అనుమతుల గడువులు ముగిస్తే ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు.అనుమతులు లేని,రెన్యువల చేసుకొని ఆసుపత్రులను గుర్తించి,కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో వైద్య,మున్సిపల్ శాఖల అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది.పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తం

## బైంసా టౌన్ సీఐ గోపినాథ్





**ప్రజాపక్షం/బైంసా :** బైంసా రోజుకోరీతిలో పెరుగుతున్న సైబర్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒకరూ అప్రమత్తంగా వ్యవహరించాలని బైంసా టౌన్ సీఐ గోపినాథ్ సూచించారు.మంగళవారం మున్సిపల్ కేంద్రమైన బైంసాలోని పులేనగర్ కాలనీ పరిధిలో గల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త సాంకేతిక విధానాలతో మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.వీటి బారిన పడకుండా ఉండేందుకు బ్యాంక్ అకౌంట్ల పాస్వర్డులు,ఓటీపీ నెంబర్లు తెలిపే విషయంలో జాగరుకతతో నడుచుకోవాలన్నారు.కొత్త నెంబర్ల ద్వారా సెల్ ఫోన్లకు వచ్చే లింక్లను ఓపెన్ చేయకూడదన్నారు.మోసాలబారిన పడనట్లుగా భావించిన,గుర్తించిన వెంటనే పోలీసుశాఖకు సంప్రదించాలని పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసు శాఖ నిరంతరం కమ్యూనిటీ కాంటక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుందని వెల్లడించారు.అసాంఘిక కార్యకలపాల కట్టడి చేసేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు.కాలనీల్లో,ఇంటి ప రిసరాల్లో అనుమానితంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.కొత్తగా ఇండ్లలో అద్దెకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నా తర్వాతే అద్దెలకు ఇవ్వాలని సూచించారు.బైంసా పట్టణాన్ని నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించేందుకు తాము పని చేస్తున్నామని వివరించారు.బెట్టింగ్ నిర్వాహకుల మాయమాటలకు, ప్రలోభాలకు తలొగ్గితే అన్ని విధాలుగా నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు.బెట్టింగ్ మాయజాలంలో పడితే జీవితాలు బుగ్గిపాలవుతాయని వెల్లడించారు.కోలుకోలేని రీతిలో కష్టనష్టాల పాలవుతారని,సమజాంలో గౌరవ మర్యాదలకు దూరమవుతురాని వివరించారు.నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యమని,ఆ దిశగా ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.రవాణా చేస్తున్నాట్లు ఉంటే వెంటనే 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

# కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి




**ప్రజాపక్షం/కేరమేరి :** కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎంఆర్పిఎస్, ప్రజాసంఘాల నాయకులు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కోతుల దాడుల్లో ప్రజలు తీవ్ర గాయాలై ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు, ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంబాల వినేష్, యువ నాయకులు పేదోర్ శ్రీనివాస్, కొట్రంగే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌక్ నుంచి మార్కెట్ గుండా ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలో కోతులు మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, ప్రజలు భయాందోళన చెందుతున్నట్లు తెలిపారు. కోతులు ఇండ్లలో చొరబడి కిరాణా సరుకులను చిందరవందర చేస్తూ, ఇంటిపైకి ఎక్కి రేకులు పగుల గొడుతున్నట్లు వెల్లడించారు. గత కొన్ని రోజుల నుండి కోతులు దాడి చేస్తున్నా ఫారెస్ట్, గ్రామపంచాయతి అధికారులకు చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నివారణ కోసం చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మాడవి తుకారాం, సుజాత్ ఖాన్, గితే తిరుపతి, రామకృష్ణ, సుధాకర్, స్వామి, సంతోష్, పోశం పాల్గొన్నారు.

## నేడు బెల్లంపల్లిలో మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. రక్తదానం మహా ప్రాణదానం అని పేర్కొంటూ, అమరవీరుల ఆత్మబలిదానాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బెల్లంపల్లి పట్టణం లోని పద్మశాలి భవన్లో ఈ రక్తదాన శిబిరం జరుగుతుందని, పట్టణ ప్రజలు, యువత మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు సీఎం సహాయనిధి దరఖాస్తుదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లిఖార్జున్ మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వడ్డేపల్లి, వెల్గనూర్, సుల్తాన్ నగర్, మల్లూరు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో ఈ చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో జుక్కల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాపండరి, రబహ్మాం, హుస్సేని, చాంద్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అటెండర్గా విధులు నిర్వహిస్తున్న విజయ్ పిట్లం మండలానికి బదిలీ అయ్యాడు. ఈ నేపథ్యంలో ఆయనను నిజాంసాగర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు రోహిత్కుమార్, రత్నంలు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. గ్రామ సేవకుడిగా విధులు నిర్వహించిన ఈయన నిజాంసాగర్ మండలకేంద్రంలోని ఆరోగ్య కేంద్రానికి అటెండర్గా వచ్చాడు, ప్రభుత్వం ఇటీవల జీపీఓగా కొలువు ఇవ్వడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్యకేంద్రంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించేవాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధు, వెంకటనరాఆయణ, సాయిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ఎంపీడీఓగా డి.శివకృష్ణ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండల ప్రజాపరిషత్ అధికారిగా దంతాల శివకృష్ణ మంగళవారం పదవీ భాద్యతలు చేపట్టారు. లోగడ నిజాంసాగర్ ఇంచార్జీ ఎంపీడీఓగా అనితారెడ్డి పని చేశారు. ఆమె నూతన ఎంపీడీఓగా వచ్చిన శివకృష్ణకు భాద్యతలు అప్పగించారు. శివకృష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, మాజీ, తాజా ప్రజాప్రతినిదుల సహాయ సహకారాలతో నిజాంసాగర్ మండల అభివృద్ధికి తోడ్పడతానని, గ్రూప్స్లో సత్తాఛాటి తొలిసారిగా నిజాంసాగర్ మండల ఎంపీడీఓగా భాద్యతలు చేపట్టినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కార్యాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు ఎంపీడీఓను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మహ్మద్నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మండల ప్రత్యేకాధికారిణి ప్రమీళ పరిశీలించారు. ఆమె లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకున్న వారికి బిల్లులు త్వరితగతిన చెల్లింపులు జరుగుతాయన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని ఆమె పంచాయతీ కార్యదర్శి అంజయ్యను ఆదేశించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్,తదితర సౌకర్యాలను పరిశీలించారు.తప్పనిసరిగా సరపడినన్ని గన్ని సంచులు,టార్పాలిన్లు,తేమ యంత్రాలు,తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అందుబాటులో ఉన్న సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు రైతులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.సరిపడినంత మంది సిబ్బంది ప్రతిరోజు కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వివరాలు రైతులకు తెలిసేలా బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు.ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలని సూచించారు.ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు.ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోవద్దని చెప్పారు.తప్పనిసరిగా తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాతనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు.దీని ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,తహసిల్దార్ ప్రభాకర్,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చేరిన వివిధ పార్టీల యువత

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలంలో వివిధ పార్టీలకు చెందిన యువత మంగళవారం నిజామాబాద్ ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి బోధన్ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, మనోహర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా ఎంపీ నివాసంలో ఎంపీ అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ భారతీయ జనతా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు, దేశంలో బిజెపి పార్టీ అభివృద్ధి పనులు నచ్చి బోధన్ మండల యువత బిజెపి పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దమావంది గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు, సోసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు పులి భాస్కర్, బండారుపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు రెడ్డి వెంకటేష్, భవానిపేట్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ యువకులు మాగిరి భూమేష్, గాయక్ వాడ్ నవీన్, శివరాజ్ పల్లి వెంకటేష్ లు పది మంది చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండలానికి చెందిన వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్‌సి కమ్మర్‌పల్లి కు చెందిన డా.నర్సింహ స్వామి వైద్య అధికారి మండలంలోని ధర్మార గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ జడ్‌పిహెచ్ఎస్ లో అయోడిన్ లోపంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.నర్సింహ స్వామి అయోడిన్ యొక్క ప్రాధాన్యత, అది శరీర వృద్ధి, మేధస్సు, అభివృద్ధిలో చేసే కీలక పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే అయోడిన్‌లో లోపం వల్ల కలిగే సమస్యలు, లక్షణాలు వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. వారు అయోడైజ్డ్ ఉప్పు వినియోగం ద్వారా అయోడిన్ లోపాన్ని నివారించవచ్చని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రఘునందన చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని విలువైన ఆరోగ్య సమాచారం పొందారు.

# రెండు రోజుల్లో సోయా కొనుగోలు ప్రారంభం



**ప్రజాపక్షం/బైంసా :** రైతులకు మద్దతు ధర రావాలన్న ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో రెండు రోజుల్లో సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పవార్ రామారవు పటేల్ తెలియజేశారు.తుఫాను వర్షాల కారణంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో జాప్యం చేసిందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న ట్లు చెప్పారు.వరి కొనుగోళ్లకు ఇబ్బందులు కలగకుండా ని యోజకవర్గంలో మూడు నాలుగు గ్రామాలకు ఒకటి కలుపుకొని 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా మండలానికి రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.పత్తి కొనుగోళ్లను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు.కొనుగోలు కేంద్రాల విషయంలో ఈపాటికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కి,వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించడంతో పాటు,అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.

# నిర్మల్ నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్.ఎల్.సి కార్యక్రమం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఎస్.ఎల్.సి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రబిత్ర కుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం(ఎస్.ఎల్.సి) యొక్క ప్రధాన ఉద్దేశం చిన్నారులు తమ అభ్యాసప్రాయాన్ని స్వయంగా అర్థం చేసుకోవడం ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం కోసం వారు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాలు పంచుకోవడం ద్వారా విద్యార్థులు తమ బలాలను బలహీనతలను గుర్తించగలరని స్వయంగా తమ ప్రగతిని అంచనా వేయగలరని భవిష్యత్తు లో లక్ష్యాలను నిర్ణయించడానికి బాధ్యతయుతమైన అభ్యాస పద్ధతిని అలవర్చుకోవడానికి తల్లిదండ్రులతో సన్నిహిత్యాన్ని సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందని ఈ (ఎస్.ఎల్.సి) విద్యార్థులు తెలియజేశారు.విద్యార్థులను,స్వతంత్రంగా సామరస్యంగా




ఆత్మవిశ్వాసంతో బాధ్యతగల అభ్యాసకులుగా తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యం అని వారు ఈ (ఎస్.ఎల్.సి) కార్యక్రమం ద్వారా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థుల విద్యా సంస్థల డీజీఎం రమణ రెడ్డి,ఏజీఎం కే.ప్రసాద్,ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి ,జడ్ సి ఓ కళ్యాణి, పాల్గొన్నారు.

# యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ సారథ్యంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ వెంకట్ నారాయణ, రూరల్ సిఐ విజయబాబు, ఎస్సై మచ్చేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది, యువత రక్తదానం చేశారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో



ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బోధన్ యువతకు పోలీస్ బృందానికి అభినందనలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు యువత ఎప్పుడు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు, శ్రీనివాస్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, ఎస్సై లు మహేష్, సునీల్, హబీబ్ ఖాన్, రమ, చంద్రమోహన్, నాయకులు గోపికృష్ణ, సాయి హరి కాంత్ చారి, అశోక్, సాయికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాద్యతలు చేపటిన ఎంపీడీవో రామకృష్ణ పంచాయతీ సెక్రెటరీలతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ గురించి ఆరా తీసి త్వరగా పూర్తి చేయించాలని తెలిపారు.అలాగే ఉపాధి హామీలో భాగంగా గొర్ల షెడ్లు,బర్ల షెడ్లు,సీతాఫలం,మునగ మొక్కలు,అయిల్ ఫామ్,మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సోలమన్ రాజ్ ఈసీ అనిల్ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## భీమా చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో భీమా చెక్కులను మంగళవారం బాధిత ఇద్దరు రైతుల కుటుంబాలకు రెండు లక్షల చెక్కును పీఏసీఎస్ అధ్యక్షుడు జాదవ్ నారాయణరావు పటేల్,ఇటీవలే మండలంలోని జావులబి,బోసి,గ్రామాలకు చెందిన వర్లే అరుణ,ఖాదిర బీ,మృతి చెందినారు.దీంతో ఇద్దరు కుటుంబాల నామినీలకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాలయ చెక్కును వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పి.నాగనాథ్,డైరెక్టర్లు,పుండలిక్,గజానన్,అక్బర్,ప్రకాశ్,సెక్రటరీ భూమయ్య,సంఘ సిబ్బంది.బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్,సూపర్వైజర్ రాకేష్,బ్యాంక్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో మూడు చెరువులకు టెండర్ ప్రక్రియ ప్రారంభం



**ప్రజాపక్షం/బైంసా :** ముధోల్ నియోజకవర్గం లో మూడు చెరువులకు పరిపాలన పరమైనా అనుమతులు మంజూరు అయ్యాయని వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.ప్రభుత్వం జి.వో.విడుదల చేయడం జరిగిందన్నారు.బాసర మండలం లోని బిదిరెల్లి చెరువుకు కోటి 15 లక్షల రూపాయలు,కుభీర్ మండలం లోని డోదర్న చెరువుకు 66 లక్షల 45 వేలరూపాయలు,తానూర్ మండలంలోని హిప్నెల్లి చెరువుకు 89 లక్షల 15వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు.మరమ్మత్తులు పూర్తి అయితే వీటి ద్వారా 600 ఎకరాల కు సాగునీరు అందుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్‌కి ధన్యవాదములు తెలిపారు.

# ఆలయ అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

## బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ




**ప్రజా పక్షం/ వేములవాడ :** రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.గత నాలుగు,ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, మేము వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరపున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటి లింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మ గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖనా? అని ప్రశ్నించారు. పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని ప్రతాప రామకృష్ణ విమర్శించారు. వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు.భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని ప్రతాప రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లాకృష్ణ, మహంకాళి శ్రీనివాస్,రేగుల రాజ్ కుమార్, రేనీకింది అశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపు లేదు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** నిత్యం ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు సంబంధిత అధికారులకు ప్రజల ప్రాణాలపై పట్టింపు లేని పరిస్థితి నెలకొంది. ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్ నాగేంద్రనగర్ మధ్యలోని కల్వర్టు ఇరువైపులా వర్షపునీరు వెళ్లకుండా చేయటంతో రోడ్డుపై నిలిచి గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం కార్లు, ఆటోలు రవాణాతో రద్దీగా ఉండే ఈ రోడ్డులో కల్వర్టు వద్ద మరమ్మతులు చేయటంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## సమగ్రనేర పరిశోధనలతో కేసుల పరిష్కారానికి పురోగతి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** సమగ్ర నేర పరిశోధనలతో కేసుల పరిష్కారానికి పురోగతి సాధిస్తామని, నేర పరిశోదన చేసేటప్పుడు ప్రతీ కేసులలో క్వాలిటి ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలని పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, పిడి యస్ రైస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్టమైన చర్యలుచేపట్టి వీటిని నివారించాలన్నారు. సైబర్ నేరాలపై స్టేషన్ల పరిదిలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. రైటర్‌లతో సమావేశం నిర్వహించారు. అదనపు డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డిలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ సతీష్, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కంజర భూమయ్య

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలతో కోసిన వరి ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కంజర భూమయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆగష్టు నెలలో అతివృష్టితో వరదలతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పంట పొలాలు కొట్టుకుపోయి తీవ్రమైన నష్టం వాటిల్లిందని, ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురవడంతో ఎకరానికి 20 క్వింటాళ్ళ వరకు మాత్రమే వరి ధాన్యం వచ్చి రైతులు తీవ్రమైన ఆర్తిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇలాంటి పరిస్తితుల్లో కోత కోసిన వరి ధాన్యం తడిసిపోయి మొలకలు వచ్చినందున రాష్ట్ర ప్రభుత్వం గతంలో అధిక వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. పండిన వరి ధాన్యం దిగుబడి రాక తీవ్రమైన నష్టం జరిగిందని, దానికి తోడు అకాల వర్షాలతో నోటికొచ్చిన పంట వర్షం పాలైందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి, వరి ధాన్యానికి గతంలో ఇచ్చిన విధంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

# జోర్డాన్ బాధితునికి టీఆర్ఎస్ అండ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఏర్గట్లకు చెందిన ఆల్గోట్ గంగాధర్ బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లాలన్న ఆలోచనతో నిర్మల్ జిల్లాకు చెందిన ఒక గల్ఫ్ ఏజెంట్ ద్వారా జోర్దాన్ వెళ్లటంజరిగింది. కానీ విధి వక్రీకరించి అతనికి చెప్పిన పని ఒకటి దేశం కానరాని ప్రాంతంలోతోటలో పని దానికి తోడు భోజన సౌకర్యంకూడా లేకుండా అతనితో పాటుగా ఇంకొంత మంది నరకయాతన అనుభవించటంజరిగింది. వీరు సోషల్ మీడియా ద్వారా వారికి జరిగిన కష్టాలనుమీడియా రూపంలో బయటకు పంపటం జరిగింది. దీన్ని గమనించి హరీష్‌రావు తీసుకుని వారు స్వస్థలానికి రావటానికి పూర్తిసహాయ సహకారాలందించి ఇటీవలనే వారిని స్వస్థలాలకు రప్పించటం జరిగింది. ఈ రోజు గౌరవ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి బాధలు తెలుసుకుని అండగా ఉంటామని ఏర్గట్ల మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కలిసి భరోసానివ్వటంజరిగింది. మాజీ ఎంపీటీసీ మధుసూదన్, నాయకులు నరేందర్‌రెడ్డి, నర్సయ్య, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# టిఆర్‌పి జిల్లా అధ్యక్షుడిగా బాస రమేష్ యాదవ్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్తాపక అద్యక్షులు మల్లన్న నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా తనను నియమించినందుకు బాస రమేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా బాద్యతలు అప్పగించినందుకు తన శక్తి మేరకు జిల్లాలో పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అన్ని వర్గాల ప్రజల్ని కలుపుకొని వెళుతు పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాస రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్తాపక అధ్యక్షులు మల్లన్న అప్పగించిన బాద్యతలు వారి సూచన మేరకు, పార్టీ ఆదేశానుసారం పార్టీని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషిచేస్తానన్నారు. జనాభా ప్రాతిపదికన



రాష్ట్రంలో బిసిలకు రావలసిన వాటాకై నిరంతర పోరాటం సలుపుతామన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఆకుల హనుమాండ్లు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుంతల సందీప్ పటేల్, సుదవోయిన సతీష్ గౌడ్, రవిరాజ్ ముదిరాజ్, భాస్కర్ మాల, శంకర్ పటేల్, శ్యామ్ మాదిగ, రవి రాజ్ బట్టు, రాజ్, అశోక్ నాయక్, ఎండి రహీం పాల్గొన్నారు.

## రోజు వారి పిపిసి డేటాను నిర్వహించాలి



**ప్రజాపక్షం/బోధన్:** అన్ని మండలాల తహసీల్దార్లు, సొసైటీల సీఈఓ ల సమన్వయంతో రోజువారిగా పీపీసీ డేటాను నిర్వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని కొనుగోలు కేంద్రాలను సబ్ కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రక్ షీట్ జనరేషన్ చేయాలని, రైస్ మిల్లులతో ఫాలో ఆఫ్ చేయాలని, బిల్లు తయారు చేయడంతో పాటు రసీదుల క్లియరింగ్ చేయాలని కౌల్ దార్ రిజిస్ట్రేషన్ వివరాలను ఏఈఓ లకు అందించాలని, డేటాను సక్రమంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఆయన వెంట స్థానిక మండల అధికారులు ఉన్నారు.

## గాలికుంటు నివారణ చర్యలు చేపట్టిన అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** పశువైద్య, పశు సంవర్ధక శాఖ మోర్తాడ్ మండల అధికారులు మంగళవారం రోజు మోర్తాడ్ మండలంలోని ధర్మోర గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 72పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అదెపు రాజేష్, మండల నరేందర్, దుగ్గెన రవి, అప్క గంగారాం, పశు సంవర్ధక శాక సిబ్బంది, మోర్తాడ్ మండల పశువైద్యాధికారి డా.గౌతమ్ రాజ్, తెసీమ ఎల్ఎస్ఏ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గౌతమ్ రాజ్ తెలిపారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయండి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో చాలా గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆర పెడితే అకాల వర్సంతో తడిసిపోయాయి. ఎండలు సరిగా లేకపోవడంతో తడిసిన వరి ధాన్యం మొలకలు వచ్చే అవకాశముందని ఈ విషయంలో తగిన న్యాయం చేయాలని మండల రైతులు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

## అయ్యా.. బోనస్ ఎప్పుడు వేస్తారు?

**ప్రజాపక్షం / నందిపేట్ :** యాసంగి గడిచిపోయింది. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం మరిచిపోయింది. పాపం రైతులు ఎదురుచూసిన జాడలేదు. అందుకే ఆశలు వదులుకున్నారు. ఈ ఖరీఫ్ పంటకు బోనస్ ఇస్తామని మంత్రులు మాట ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో సన్నాలు కాంట అయి రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు పడగానే రెండు మూడు రోజులలో బోనస్ వేయాలని వ్యవసాయాధికారులకు ఆదేశాఎప్పుడు వస్తాయో అని రైతులు ఎదురుచూస్తున్నారు. దిగుబడి రాక వరి కోత మిషన్ ఖర్చు పెరిగిపోవడం, పట్టాల ఖర్చు, వడ్లు ఎండిపోవడానికి కూలీల ఖర్చు తడిసి మోపెడయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బోనస్ వస్తే కొంత ఆసరా అవుతుందని ఆశతో ఎదురుచూస్తున్నామని సిఎం వెంటనే బోనస్ వేయాలని కోరుతున్నారు.

## సైబర్ క్రైంపై డిజిటల్ అరెస్ట్ అవగాహన

**ప్రజాపక్షం/బాల్కొండ:** ఎస్‌బి బ్యాంకు వన్నెల్(బి) బ్రాంచ్‌లో బ్యాంకు మేనేజర్ సురేందర్‌బాబు ఆధ్వర్యంలో బాల్కొండ పోలీసు వారు సైబర్ క్రైంపై డిజిటల్ అరెస్ట్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. హెడ్ కానిస్టేబుల్ వాసుదేవ్, సైబర్ కానిస్టేబుల్ ప్రశాంత్, రమేష్, బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## షీ టీంకు సమాచారమివ్వాలి

**ప్రజాపక్షం/బాల్కొండ :** మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సబ్‌డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు విష్ణుష్, సుమతిలు అన్నారు. విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్ టీజింగ్, వేధింపులకు గురైతే పోలీసు శాఖేర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచటంజరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యే వారు భయపడకుండా సమాచారమిస్తే రక్షణ కల్పిస్తామన్నారు. 8712659795,డయల్ 100కు సమాచారమివ్వాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మాసాయిపేట రైతువేదికలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల సూచన ఉండడంతో రైతులు ధాన్యం నూర్పిడిని వాయిదా వేసుకోవాలని ఇంతకుముందే నోరు ఫీడ్ ఇంతకుముందే నూర్పిడి చేసిన రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జయచంద్ర రెడ్డి సూచించారు. అలాగే ధాన్యం తూకంను వర్షాలు తగ్గేవరకు వాయిదా వేయాలని తెలిపారు. ధాన్యమును రైతులు మధ్య దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. రైతులకు ఇబ్బంది జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఎంపీడీవో విగ్నేశ్వర్, ఎ ఒ కవిత, ఐకెపి సిబ్బంది, గ్రామ పంచాయతీల కార్యదర్శి,ఇపిఒలు,విఒఎలు,సిసిలుపాల్గొన్నా రు.

## పుటిన రోజు సందర్బంగా చీరలు, స్వీట్ డబ్బాలు పంపిణీ

**ప్రజాపక్షం/కొండాపూర్:** ప్రజాసేవకుడు బీఆర్ ఎస్ యువ నేత పడమటి అనంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన అభిమానులు ,మిత్రులు శ్రేయోభిలాషులు, పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా గుంతపల్లి, చెర్లగోపులారం, గ్రామాలలో మహిళలకు చీరలను స్వీట్ బాక్స్ లను అనంత్‌రెడ్డి అందజేశారు. చీరలు స్విట్ బాక్స్ లు స్వీకరించిన మహిళలు అనంత్ రెడ్డి ని ఆశీర్వదిస్తూ అభినందించారు. ఈ వేడుకల్లో అనంత్‌రెడ్డి, అభిమానులు నవీన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, హరికృష్ణ నరేందర్ రెడ్డి ఆయన మిత్రులు పాల్గొన్నారు. గోపులారంలో చీరల పంపిణి కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కమిషన్ మాజీ డైరెక్టర్ డి ప్రేమనందం బీఆర్ఎస్ నాయకులు సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు వంశీ నాయకులు లక్ష్మణ్, రాములు ,బాస్కర్, శ్రీకాంత్, తదతరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావు తండ్రి మృతికి సంతాపం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, తండ్రి తన్నీరు. సత్యనారాయణరావు మృతి పట్ల బీఆర్ ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి తన సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు.

## స్మశాన వాటికకు ఐదెకరాల స్థలం కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ జునియర్ కళాశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులు ఇవ్వాల్సిందిగా టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కలెక్టర్‌కు ఆమేరకు వినతి పత్రం సమర్పించారు. మూడు రోజుల క్రితం టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ జూనియర్ కళాశాల పై సమీక్ష నిర్వహించారు. బాయ్స్ హై స్కూల్ జూనియర్ కళాశాలను వేరు చేస్తూ ప్రహరీ నిర్మాణం ,పెయింటింగ్, గ్రావెల్ వేయించడం లాంటి పనుల కోసం 1 కోటి 30 లక్షల రూపాయల నిదులు అవసరం అవుతాయని అదికారులు జగ్గారెడ్డి నిర్మలా దృష్టికి తీసుకు వచ్చారు. ఆమేరకు టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. నిధుల కేటాయింపు విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో పాటు అతి త్వరలో అవసరమైన నిదులు కేటాయింపు విషయంలో కలెక్టర్ సానుకూలకంగా స్పందించడంతో పాటు అతి త్వరలో అవసరమైన నిదులు మంజూరు చేస్తానని తెలిపారని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు.

**క్రైస్తవుల స్మశాన వాటిక కోసం ఐదెకరాల స్థలం కేటాయించండి:**సంగారెడ్డి నియోజకవర్గంలో క్రైస్తవులు స్మశాన వాటిక లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కోసం సంగారెడ్డి పరిసరల్లో ఐదెకరాల స్థలం కేటాయించాలని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. సోమవారం సంగారెడ్డి, నియోజకవర్గంలో పలు పాస్టర్లు కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ జార్జీతో కల్సి ఈ మేరకు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక కు త్వరలో స్థలం కేటాయింపు విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు వారు వివరించారు.

## ఉపాధ్యాయుడిగా, ఎంఇఒగా ధనుంజయ్ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. అల్లాదుర్గం మండల విద్యాధికారి ధనుంజయ్ పదవి విరమణ సందర్భంగా మండల పరిధిలోని ముస్లాపూర్ ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ సభ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తన ఉపాధ్యాయ వృత్తిలో ధనుంజయ్ అంకితభావంతో పనిచేశాడని, ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థులను క్రమశిక్షణ, ఉత్తమ బోధనతో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఎంఈఓ ధనుంజయ్ పదవి విరమణ పొందడం బాధాకరమైన ఉద్యోగరీత్య సహజమని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర హెడ్మాస్టర్ల సంఘం కోశాధికారి తుకారం, జిల్లా అధ్యక్షులు మధుమోహన్లు మాట్లాడుతూ వృత్తిలో క్రమశిక్షణకు కట్టుబడి, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులను మంచి విద్యాబోధన అందించిన మంచి వ్యక్తి అన్నారు. అనంతరం ఎంఈఓ ధనుంజయ దంపతులను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మణ్, రమేష్, నర్సింలు, వివిధ పార్టీ నాయకులు నిమ్మరమేష్, బ్రహ్మం, కచూర్ రావు, తో పాటు వివిధ మండలాలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఉద్యోగులు ,నిజాయతీ నిష్పక్షపాతముగా ,బాధ్యతాయుత బావనలతో నిధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కేంద్ర విజిలెన్స్ కమీషన్ ఆద్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొన అదికారులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్బముగా కలెక్టర్ మాట్లాడుతూ వృతికి విలువ తెచ్చేది నైతికత అని విధి నిర్వహణలో పారదర్వకతతో మంచి పాలన సాధ్యమవుతుందని సమగ్రతతో సేవలందంచడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు. ప్రతి శాఖాదికారి తన కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందితో బాధ్యత సమగ్రత విలువలను పెంపొందిచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రుతి కీర్తి ఎస్‌పి రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్‌సిపురం , యూనిట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాదురి, సతీష్ రెడ్డి డీఎస్పీ వివిధ శాఖల అదికారులు ఆర్‌సీపురం , యూనిట్‌కు చెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పట్టణాల్లో మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై వర్క్‌షాప్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**అమృత్ 2.0 లో భాగంగా జిల్లాలోని బోధన్, ఆర్మూర్ మున్సిపల్ పట్టణాల్లో ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పన విషయమై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా సౌకర్యాలను మెరుగుపరుస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని ఈ సందర్భంగా కల్టెర్ వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు నిర్ణీత నమూనాలో ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన వివరాలను పక్షం రోజుల లోపు సమర్పించాలని సూచించారు. ఇప్పటికే రెండు మున్సిపాలిటీలలో డ్రోన్ సర్వే పూర్తి చేశారని, ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల పరిశీలన ప్రక్రియ కూడా జరిపారని వెల్లడించారు. పట్టణాల భవిష్యత్ అభివృద్ధి, తాగునీటి సరఫరా మెరుగుదల, పార్కుల అభివృద్ధి వంటి వాటికి మాస్టర్ ప్లాన్ ఏవిధంగా ఉపకరిస్తుందనే అంశాలను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ డైరెక్టర్ రష్మీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో అదనపు కలెక్టర్ అంకిత్, దిలీప్‌కుమార్, అధికారుల పాల్గొన్నారు.

## ఎంపిడిఒను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం మండల ఎంపిడిఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్వైతను బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ఎఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వీరమనేని సాగర్ రావు, గుగులోతు జగన్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె ముస్తఫా, కొత్తూరు రంగాపురం, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరే సంపత్, పిండి కుమార్, వరద రాజు, కొత్తూరు గ్రామ పార్టీ కార్యదర్శి నాంచారి కుమార్‌లు పాల్గొన్నారు.

## మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కాశిబుగ్గ ప్రాంతంలో ముదిరాజ్ అధ్యక్షుడు బిల్ల శివ శంకర్ ఆధ్వర్యంలో శ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, చిన్న వడ్డేపల్లి చెరువు కట్టపైన అమ్మవారి విగ్రహానికి జలాధివాసం నిమిత్తం ప్రతి ఇంటి నుండి ఒక బిందెడు చొప్పున నీళ్లను 108 బిందెలతో ఊరేగింపుగా మహిళలు ముదిరాజ్ కులస్తులందరూ ర్యాలీగా వెళ్ళారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ ముదిరాజ్ అధ్యక్షుడు బయ్యా స్వామి, కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై గ్రామాలను సందర్శించిన డిపిఒ యాదయ్య

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. గ్రామంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించి నర్సరీ, నీ సందర్శించారు. అలాగే వడ్ల కొనుగోలు కేంద్రాలలో సందర్శించి ఈ అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా తాటిపత్రిలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంత రం వెంకటాపూర్ కె గ్రామంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిఓ వెంకట నరసింహారెడ్డి, కార్యదర్శులు కవిత,ప్రేమ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రం లోని సబ్ మార్కెట్ యార్డులో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, సందర్శించారు. రైతుల యొక్క వరి కుప్పల తేమశాతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెంథ తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున రైతులు వడ్ల కుప్పలపై తాపర్ల కవర్లను ను ముందుగానే సమకూర్చుకొని ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## బ్యాంకు ఉద్యోగి చెరువులో దూకి ఆత్మహత్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామ దుబ్బచెరువులో పడి ఓ బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడి ఇక్కడ జరిగిన విషయం తెలిపి వివరాలు అడిగి తెలుసుకొని ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ గాజులరామారంలో నాగ చారి 35 ఓ ప్రైవేట్ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేసేవాడు అయ్యప్ప మాల వేసుకున్న అతను భార్యకు గుడికి వెళుతున్న అని చెప్పి సోమవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి బ్యాగు ఐడి కార్డు చెరువు కట్ట పై ఉంచి భార్యతో ఫోన్లో చెరువు చూపించి నాకు బ్రతకడం ఇష్టం లేదని చెరువులో దూకి ఆత్మహత్య పాల్పడినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మంగళవారం ప్రొద్దున గజ ఈతగాళ్ల సహాయంతో శవాన్ని బయట తీసి పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.